## 15

# 1 తిమోతి:
# సువార్తికుల చేతి పుస్తకం

**శీర్షిక**

మొదటి తిమోతి పొందినవాని పేరున పిలువబడింది, యౌవన సువార్తికుడు (1:2).

**పూర్వ చరిత్ర**

పౌలు పత్రికలు సహజంగా స్థానిక సంఘాలకు వ్రాయబడినవి, (రోమీయులకునుండి 2 థెస్సలొనీకయులవరకు) వ్యక్తులకు వ్రాయబడినవి. వీటిలో మొదటి తిమోతి వ్యక్తికి అడ్రస్ చేయబడింది. మూడు (1, 2 తిమోతి, తీతు) అనే రచనలు, 1 తిమోతి "కాపరుల పత్రికలు" అని పిలువబడేవి. ఈలాటి పేరు, సువార్తికులను "పాష్టర్లు" అని పిలిచే మతశాఖల ఆచారంనుండి పుట్టుకొని వచ్చినట్టుంది. ఏదియెలాగున్నా, క్రొత్త నిబంధనలో "పాష్టర్" అనే పదం సంఘ పెద్దలకు లేక పై విచారణ కర్తలకు (అపొస్తలుల కార్యములు 20:17, 28; ఎఫెసీయులకు 4:11; 1 పేతురు 5:1-4) వర్తింపజేయబడింది, సువార్తికులకు ఉపదేశకులకు కాదు. గనుక, 1, 2 తిమోతి, తీతు పత్రికలు "సువార్తికుల పత్రికలనడం" శ్రేష్ఠము.

అపొస్తలుల కార్యాల అంతంలో, పౌలు 2 సంవత్సరాలు చెరలో ఉన్నాడు (అపొస్తలుల కార్యములు 28:30, 31), అయితే అతడు త్వరలో విడుదల కావచ్చునని ఎదురు చూస్తున్నాడు (ఫిలేమోను 22). రోమావాడైన క్లెమెంతు ప్రకారం (క్రీ.శ. 95), పౌలు విడుదల చేయబడినట్టును, తాను గతంలో ప్లాన్ చేసినట్టు స్పెయిన్‌వరకు కూడ వెళ్లినట్టును (రోమా 15:24, 28), క్రీ.శ. 64-65లో తిరిగి బంధింపక ముందు యిదంతా జరిగిందట. రోమా యొక్క రెండు చెరసాల మధ్య కాలంలో మొదటి తిమోతి, తీతు ఉత్తరాలు సరిపోతాయి. ఈ మధ్య స్వతంత్ర కాలంలో, పౌలు ఎఫెసువరకు తిమోతితో ప్రయాణం చేసి తిరిగి వచ్చి అతని కలిసికొనే ప్లానులో (3:14) తిమోతిని ఎఫెసులో విడిచిపెట్టి అతడు మాసిదోనియకు వెళ్లాడు (1:3) మాసిదోనియనుండి క్రీ.శ. 63-64 ప్రాంతంలో ఈ ఉత్తరం వ్రాయబడియుండవచ్చు.

పౌలు హృదయంలో తిమోతికి ప్రత్యేకమైన స్థానముంది. అతడు లుస్త్రనుండి వచ్చాడు (అపొస్తలుల కార్యములు 16:1); ఆమె తల్లియు, అవ్వయు భక్తిగల యూదా స్త్రీలు (2 తిమోతి 1:5; 3:15). పౌలు యొక్క తొలి సువార్త ప్రయాణ కాలంలో అతడు మార్పు చెందియుండవచ్చు (1:2; అపొస్తలుల కార్యములు 14:6, 7). తన రెండవ సువార్త ప్రయాణంలో పౌలు లుస్త్రగుండా వెళ్లుతున్నప్పుడు, తన సహచరులతో కూడ చేరమని యితరులకంటె వ్యత్యాసమైన ఈ యువకుని ఆహ్వానించియుండవచ్చు

(అపొస్తలుల కార్యములు 16:1–3). ఆ సమయం మొదలుకొని, పౌలుతో మానని ప్రయాణపు సహచరుడుగాను, స్నేహితుడుగాను, నమ్మకమైన జత పనివాడుగాను తిమోతి ఉన్నాడు (ఫిలిప్పీయులకు 2:19–22).

మొదటి తిమోతి పత్రిక బహు వ్యక్తిగతమైనది. స్థానిక సంఘ విషయాల మీద అభ్యాస సంబంధమైన సలహాలతో, "దైవ జనుడు" (6:11) ఎలా ప్రవర్తించాలో ఉపదేశించాడు. దీనివెంట వచ్చే రెండు పత్రికలతో, ఈ పత్రిక దేవుని వాక్యాన్ని ప్రకటించడానికి తమ్మును తాము అర్పించుకున్న ప్రతివాని జీవితాన్ని, పనిని యిది అవుట్‌లైన్ చేస్తుంది.

**అవుట్‌లైన్**

"హిత" అనే పదం పౌలుచే వాడబడింది (1:10) వైద్య సంబంధమైన పదం – దీనికి "ఆరోగ్యకరమైన" అనేది అర్థం (2 తిమోతి 1:7, 13; 4:3; తీతు 1:9, 13; 2:1, 8 చూడు).

వందన వచనం (1:1, 2).

I. ఆరోగ్యకరమైన సంఘం కలిగియుండడం ఎలా (1:3–3:16).
   A. రోగంతో యుద్ధం చేయి (అబద్ధ బోధ) (1:3–20).
   B. మంచి ఆరోగ్యకరమైన అలవాట్లను ప్రోత్సహించు (2; 3).
      1. దేవుని ఆనందింపజేయు ఆరాధన (2).
      2. దేవునికి అంగీకారమైన నాయకత్వం (3).

II. ఆరోగ్యకరమైన సువార్తికులు ఉండేదెలా (4:1–6:19).
   A. సత్యాన్ని – సత్యాన్ని మాత్రమే ప్రకటించడానికి నిన్ను నీవు సమర్పించుకో (4).
   B. సంఘంలోని ఆయా గుంపులతో ఎలా నడుచుకోవాలో నేర్చుకో (5:1–6:2).
      1. వృద్ధులైన సభ్యులు (5:1, 2).
      2. విధవరాండ్రు (5:3–16).
      3. పెద్దలు (5:17–25).
      4. బానిసలు (6:1, 2).
   C. నీ ఉద్దేశాలు పవిత్రంగా ఉంచుకో; అబద్ధ బోధకులు చేయునట్లు "డబ్బు కొరకు" ఉపదేశింపకు (6:3–19).

ముగింపు ఆదేశం, దీవెన (6:20, 21).

**1 తిమోతికి వ్రాసిన పత్రికనుండి పాఠాలు**

స్థానిక సంఘ సువార్తికుడు "పాస్టర్" కాదు; సువార్తికునికి సంఘం మీద పై విచారణ చేసే పని లేదు. అంటే, స్థానిక సంఘానికి సంబంధించిన బాధ్యతలు అతనికి

లేవని దీని అర్థం కాదు. 1, 2 తిమోతి, తీతు పత్రికలనుండి, అతనికి అనేకమైన బాధ్యతలున్నట్టును; స్థానిక సంఘ నాయకులలో తాను ఒకడైయున్నట్టును స్పష్టమౌతుంది. సంఘానికి నిర్ణయాలు చేయడంవలన అతడు తన నాయకత్వాన్ని నెరవేర్చడం కాదు, కాని దైవికమైన మాదిరిని కనుపరచుటవలనను, వాక్యాన్ని నమ్మకంగా ప్రకటించడం వలనను దాన్ని జరిగిస్తాడు (4:16)! అది భక్తి పూర్వకమైన భయముతో కూడిన పనియై ఉంది!

నీవు ఫుల్ టైమ్ సువార్తికుడవు కాకపోయినా, 1 తిమోతి నీకు చాలా తెలుపుతుంది. మనమందరం సత్యాన్ని పంచుకొనేవారమైయుండాలి (మత్తయి 28:18–20). స్థానిక సంఘానికి సంబంధించినవియు, వ్యక్తిగతమైనవియు అనేక సంగతులు ఈ రచనలో ఉన్నాయి. దీన్ని జాగ్రత్తగా చదువు; దీన్ని వ్యక్తిగతంగా తీసికో.

మనం నివసించే భౌతిక సంబంధమైన లోకానికి బహుగా ఆచరణ యోగ్యమైన భాగం ధనానికి సంబంధించిన ఉపదేశమైయుంది (6:6–10, 17–19). మహా గొప్ప సవాలులలో ఒకటి 8వ వచనంలో కన్పిస్తుంది: "అన్న వస్త్రములు గలవారమైయుండి *వాటితో తృప్తిపొందియుందము.*" అది ఎలా చేయాలో పౌలు నేర్చుకున్నాడు (ఫిలిప్పీయులకు 4:11నుండి.); మనం నేర్చుకున్నామా?

---

## "యౌవనస్థులకు ఒక పాఠం"
## (1 తిమోతి 4:12)

యువకుడుగా గౌరవంగా చూడబడాలి అంటే యిలా జీవించాలి (4:12).

I. విశ్వాసులకు మాదిరిగా ఉండుము.
   A. పెద్దవారిని యువకులకు మాదిరిగా ఉండమని అంటూ ఉంటాం. కాని పౌలైతే యువకుడైన తిమోతిని పెద్దవారికి మాదిరిగా ఉండమంటున్నాడు. యువకులారా, మీకు తరచు మీరు ఊహించినదానికంటె ఎంతో ఎక్కువైన ప్రాబల్యమున్నదని గ్రహించండి – పెద్దవారికి అవసరమైన గుణగణాలు యువకునిగా నీకున్నాయి. అనేక రంగాల్లో నీవు ముందుగా ఉండగలవు (మాదిరిగా ఉండగలవు):
      1. నీ అనేకమైన తలాంతులు ప్రభువు కొరకు వాడు.
      2. ఆదర్శం.
      3. ఆసక్తి, ఉత్సాహం.
   B. వృద్ధులైన క్రైస్తవులు క్రైస్తవ జీవితం జీవించ ఎదురు చూడబడతారు; తరచు వారి మాదిరి యితరులపై అంత ప్రభావాన్ని కనుపరచదు. ఒక యువకుడు ప్రత్యేకమైన జీవిత విధానాన్ని అనుసరించినప్పుడు, ప్రజలు తేరి చూచి దాన్ని గమనిస్తారు! మంచి మాదిరిగా ఉండ తీర్మానించుకొంటారు!

II. ప్రధానమైన విషయాలలో మాదిరిగా ఉండు:

A. మాటయందు (ఎఫెసీయులకు 4:2ఎ).

1. "చెడ్డ మాటలు పలుక" మానివేయి. ఆంగ్ల భాషలోనుండి ఎన్నుకొనడానికి నీకు 4 లక్షల పదాలున్నాయి. ముతక మాటలు మాట్లాడేవాడు భాషలో దరిద్రుడని కనుపరచుకుంటాడు.
2. "క్షేమాభివృద్ధికరమైన మాటలే" పలుక నేర్చుకో (కీర్తనలు 19:14; సామెతలు 25:11).
   - ఎ. దయ, జాలి, కనికరము, ప్రేమ ప్రోత్సాహకరమైన మాటలే పలుకు.
   - బి. యేసును గూర్చి యితరులకు నేర్పడానికి నీ పెదవులను వాడు.

B. ప్రవర్తనలోను (మత్తయి 5:13–16).

1. బైబిలు కాలంలో మాంసాన్ని నిలువ ఉంచడానికి ఉప్పు ఉపయోగించేవారు. సమాజాన్ని చెడకుండ ఉంచే పనిలో క్రైస్తవులు లోకానికి భిన్నంగా ఉండవలసియుంది.
2. తమ ప్రత్యేకతను పోగొట్టుకున్న "క్రైస్తవులు దేనికి పనికిరానివారే." వ్యత్యాసంగా ఉండగోరతావా, "క్రీస్తు సువార్తకు తగినట్టుగా నడుచుకో" (ఫిలిప్పీయులకు 1:27ఎ). "మూర్ఖమైన వక్రజనము మధ్య, నిరపరాధులును నిష్కళంకులును అనింధ్యులునైన దేవుని కుమారులగునట్లు, ... అట్టి జనము మధ్యను మీరు జీవవాక్యమును చేత పట్టుకొని లోకమందు జ్యోతులవలె కనబడుచున్నారు" (ఫిలిప్పీయులకు 2:15)!

C. ప్రేమలోను (యోహాను 13:34, 35).

1. మనము దేవునిని, సాటి మానవుని కూడ ప్రేమింపబద్ధులమైయున్నాము (మత్తయి 22:37–39). అనేక విషయాలలో, మనది ప్రేమలేని లోకం; జీవించడానికి యోగ్యమయ్యిందిగా నీవు దాన్ని చేయవచ్చు.
2. 1 కొరింథీయులకు 13:4–7లో ప్రేమంటే ఏమో తెలుపబడింది.
   - ఎ. ప్రేమ జనులను పాడుచేయదు (4ఎ వ.).
   - బి. మనకంటె యితరులు ఎక్కువ విజయం సాధించితే ప్రేమ అసూయపడదు (4బి వ.).
   - సి. ప్రేమ త్వరగా కోపపడదు (5సి వ.).
   - డి. ప్రేమ అనుమానించదు (7బి వ.)

D. విశ్వాసములో (ఎఫెసీయులకు 6:16).

1. లోకము భయము, ఆందోళన, అనుమానాలతో నింపబడియుంది. దానికి విశ్వాసము ఎంత అవసరమో! విశ్వాసంతో

జీవించడమంటే ఏమిటో కనుపరచుతూ లోకానికి ముందు నడువు. దేవుని వాగ్దానములయందు నమ్మిక కలిగి జీవించు (రోమా 8:28; ఫిలిప్పీయులకు 4:13; మత్తయి 28:20).

2. పరిణామ సిద్ధాంతము, మరియు యితర మానవతావాద తత్వ శాస్త్రంతో విశ్వాసాన్ని లయపరచడానికి అపవాది సమస్తాన్ని జరిగిస్తున్నాడు. నీ విశ్వాసాన్ని కట్టుకో:
   ఎ. బైబిలును చదువుతూ ఉండు (రోమా 10:17).
   బి. నీవు నేర్చుకున్నదాని ప్రకారం బ్రదుకు (యాకోబు 2:20). "మృత విశ్వాసము" విలువలేనిది.

E. పవిత్రతలోను (యాకోబు 1:27; 1 థెస్సలొనీకయులకు 5:22).

1. ఇది హృదయంలో ఆరంభమౌతుంది (మత్తయి 5:8; సామెతలు 23:7). నీ ఆలోచనా రంగుచేత నీ ఆత్మ అద్దకం వేయబడింది. నీవు చదివేది చూచేది ఏమో గమనించు.
2. సాతాను నీ మీద రెండంతల దాడి చేస్తున్నాడు; వాడు నీ విశ్వాసాన్ని లయపరచ జూస్తున్నాడు. అదే సమయంలో, పాపంతో పరిశోధన చేసి చూడమంటున్నాడు. ఈ దాడులు కలిసిపోతాయి. భక్తిహీనమైన జీవితం జీవించేలా నిన్ను వాడు నడిపింపగలిగితే, బైబిలు వద్ద నీవు నెమ్మదిగా ఉండలేవు; నీ విశ్వాసాన్ని లయపరచే సిద్ధాంతాలను నీవు అంగీకరింప సిద్ధపడతావు. నీ నిజాయితిని, విశ్వాసాన్ని భద్రపరచుకొనజూస్తూ, పవిత్రంగా జీవించడానికి తీర్మానించుకో!
3. పవిత్రత అనే పరిధిలో యౌవనులకు కొంత ప్రత్యేకమైన సవాల్లు ఉన్నాయి (2 తిమోతి 2:22). "యౌవనేచ్ఛలు" అనేవాటిలో కేవలం లైంగిక పవిత్రత మాత్రమే చోటు చేసికొనలేదు. అయితే అది తప్పక అందులో చేర్చబడింది. నీవు శోధింపబడినప్పుడు, "*పారిపో!*" ఆ శోధననుండి దూరంగా తొలిగిపో!

ముగింపు

A. నీవు ఎల్లవేళలా దేవుని వాక్యం మీద ఆధారపడాలనేది నీ కొరకైన మా ప్రార్థనయై ఉంది (కీర్తనలు 119:9–11).

B. ఇప్పటికే నీవాపని చేయకున్నట్టయితే, ఇప్పుడే దానికి అనుకూల సమయం. నీ యౌవన జీవితాన్ని దేవుని చేతుల్లో పెట్టు "దుర్దినములు రాకముందే – ఇప్పుడు వీటియందు నాకు సంతోషము లేదని నీవు చెప్పు సంవత్సరములు రాకముందే, ... నీ బాల్య దినములందే నీ సృష్టికర్తను స్మరణకు తెచ్చుకొనుము" (ప్రసంగి 12:1)!